## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా ఏప్రిల్ 25 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకంతీసుకు వచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. నిజాంపేట మండలంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. లబ్ధిదారురాలు కంది పద్మ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ గృహాలు నిరుపేదల స్వప్నాలని, ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం కలలు కంటున్న వారికి ఈ పథకం ద్వారా ఆ కల నెరవేరుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నిజాంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్పివి టీకాను వేస్తున్న సిబ్బంది



**నాగిరెడ్డిపేట మండలం ఏప్రిల్ 25:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం రోజున హెచ్ పి వి టీకాను పట్టణం సంవత్సరాలు బాలికలకు వేస్తున్న సిబ్బంది . ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండడానికి ముందస్తు జాగ్రత్తగా ఉండేలా ఉపయోగపడుతుందని డాక్టర్ సుజన్ కుమార్ తెలిపారు . ఈ టీకాను 14 సంవత్సరాలు నిండిన బాలికలకు అందిస్తున్నామన్నారు . నేడు ఈ టీకాల పంపిణీ కార్యక్రమంలో 20 మందికి టీకా ఇవ్వడం జరిగింది . కావున మండలంలోని 14 సంవత్సరాల నుండి బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగిరెడ్డిపేట సర్పంచ్ మన్నె వెంకట్ గోపాల్పేట సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్ పాల్గొన్నారు . ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ సునంద, సుభాషిని , డీఈవో బాలకృష్ణ, మెయిల్ అసిస్టెంట్ మురళీకృష్ణ, ఏఎన్ఎం సంగీత , అటెండర్ అశ్వక్ ఆశలు పాల్గొన్నారు .

## కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్



**హైదరాబాద్ శేరిలింగంపల్లి(తెలంగాణవాణి విలేకరి)**

ప్రతిభకనబరించిన విద్యార్థులకి కేటీఆర్ తో కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సన్మానం భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ కార్యక్రమల అమలు తీరును కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ ను కేటీఆర్ అభినదించారు. అనంతరం కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ తిరుపతి శ్రీవారి ప్రసాదంను అందించారు. అలాగే ప్రతిభ కనబరించిన పలువురు విద్యార్థులకి కేటీఆర్ తో కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సన్మానించారు.

## వెలిమెల ప్రాంతంలో హిందూ సమ్మేళనం విజయవంతం



**రామచంద్రపురం / వెలిమెల (తెలంగాణ వాణి ప్రతినిధి)**

వెలిమెల, నాగులపల్లి, కొల్లూరు గ్రామాల హిందూ సమైక్య సేన ఆధ్వర్యంలో నిర్వహించిన "హిందూ సమ్మేళనం" కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామాల నుంచి భారీగా ప్రజలు, భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.శ్రీ దుర్గ శంకర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం నుంచే ప్రారంభమైన ఈ సమ్మేళనంలో ప్రత్యేక పూజలు, భజనలు, ధార్మిక ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. హిందూ ధర్మం, సంస్కృతి పరిరక్షణపై ప్రసంగకర్తలు అవగాహన కల్పించారు. సమాజంలో ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ అవసరాన్ని వారు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు, ప్రచారకులు హిందూ సమాజ బలపరిచేందుకు ఇలాంటి సమ్మేళనాలు అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. భారీగా ప్రజల స్పందనతో హిందూ సమ్మేళనం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యతతో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కాలనీల అభివృద్ధి నీటి సంరక్షణపై మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశం



**హైదరాబాద్/ శేరిలింగంపల్లి ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి విలేకరి)**

సైబరాబాద్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మున్సిపల్ కమీషనర్ శ్రీజన జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఇతరఉన్నతాధికారులతో కలిసి వివిధ కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలునీటి పొదుపు ఇంకుడు గుంతల నిర్మాణం రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృధాను అరికట్టాలని అధికారుల కోరారు. ప్రతి ఇంట్లో కాలనీ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఉండదని వివరిం చారు. పార్కుల అభివృద్ధి కాలనీలలోని పార్కులను సుందరీ కరించడంతో పాటు, పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కు లలో వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలు మరియు సరైన లైటింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కాలనీ అసోసియేషన్లకు సూచించారు. పరిశుభ్రత వ్యర్థాల నిర్వహణ: చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా, తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. కాలనీలను జీరో వేస్ట్ జోన్లుగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కాలనీ అసోసియేషన్ల భాగస్వామ్యం: స్థానిక సమస్యల పరిష్కారంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు క్రియాశీలక పాత్ర పోషించాలని, అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, సర్కిల్ స్థాయి అధికారులు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆల్ మేవా భద్రాద్రి జిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా దస్తగిరి ఏకగ్రీవ ఎన్నిక

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**



సమస్త మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎండి ఆదిల్ షరీఫ్ ముఖ్య అతిథిగా, షేక్ జహంగీర్ షరీఫ్ అధ్యక్షతన శనివారం జే ఐ హెచ్ కార్యాలయం లో మైనారిటీ ఉద్యోగుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథి రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆదిల్ షరీఫ్ మాట్లాడారు. మైనారిటీ ఉద్యోగుల ఎదురుకుంటున్న సమస్యలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా లో నూతన ఆడహాక్ కంటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా షేక్ జహంగీర్ షరీఫ్ ఎన్నిక కాగా జిల్లా అధ్యక్షులుగా షేక్ దస్తగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా రంజాన్ మియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండి ఆశీఫ్ హుస్సేన్, జిల్లా కోశా



ధికారి గా షేక్ ఖాసీం పాషా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా యాకుబ్ పాషా,ముఖరం లను ఎన్నుకున్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎండీ నయీమ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు యాకుబ్ పాషా ఆల్ మేవ రాష్ట్ర కార్యదర్శులు ఖాజా జమీరుద్దీన్, అజ్గర్ ఖాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలీం, లాల్ మొహమ్మద్, బాషావలి,దస్తగిరి, ఆరిఫ్, అక్బర్., సలీం, షఫీ, హాసన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**- రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా పోతిని**

**- ప్రధాన కార్యదర్శిగా తీగల సాగర్**

కొత్తగూడెం (తెలంగాణ వాణి)

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు మూడు రోజులపాటు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్ ఆవరణలో ఘనంగా జరిగాయి. మూడు రోజులు పాటు జరిగిన ఈ మహాసభలో రాష్ట్ర, జాతీయ సంఘం నాయకులు పాల్గొని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈనెల 25న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభల అనంతరం రాష్ట్ర కమిటీ, ఆఫీసు బేరర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు



పోతినేని సుదర్శన్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ లు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులు గా జూలకంటి రంగారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, పీ జంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, మాదినేని రమేష్,కందాల ప్రమీల మల్లు నాగార్జున రెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, శెట్టి వెంకన్న, యం శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి,వర్ణ వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శులు అన్నవరపు సత్యనారాయణ, బొంతు రాంబాబు, శీలం ఫకీరమ్మ, లెల్లెల బాలకృష్ణ, ఉడుత రవీందర్,వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాటూరి బాలరాజ్ గౌడ్, ఈసంపల్లి బాబు, వెంకటేష్, డి బాల్ రెడ్డి,కొక్కెరపాటి పుల్లయ్య,వెంకట్ మావో,దుబ్బాక రాంచందర్,చందు నాయక్, కోశాధికారి మూడ్ శోభన్లు ఎన్నికైనట్లు ఆ సంఘం ప్రకటించింది.

## ప్రభుత్వ సానుకూల స్పందన హర్షణీయం

**ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యం**

**ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలి**

**కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం (తెలంగాణ వాణి)

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం హర్షణీయమని, ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చని కార్మికుల సమ్మెపోరాటం మరోసారి రుజువుచేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేపట్టిన సమ్మె విరమణ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం కావడం శుభపరిణామమని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సమ్మె కాలంలో కార్మికులు ప్రదర్శించిన ఐక్యత స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కేవలం తాత్కాలికంగా హామీలు ఇచ్చి చేతులు



దులుపుకోకుండా, ఇచ్చిన ప్రతి మాటను గెజిట్ రూపంలోకి మార్చి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను వీడి, వారి సంక్షేమానికి పెద్దపీట వేసినప్పుడే వ్యవస్థలు బలోపేతం అవుతాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## పొట్లపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద చలివేంద్రం ఏర్పాటు



**హుస్నాబాద్ ఏప్రిల్ 25 (తెలంగాణ వాణి ఆర్ సి)**

హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామం లో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలి వేంద్రం కు ఉప సర్పంచ్ చెప్యాల శ్రీధర్, కూల్ వాటర్ క్యాండ్లు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు కొంకటి సదానందం, చొప్పరి శ్రీనివాస్, నర్మెట కనకయ్య మౌటం రాధ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**నాగిరెడ్డిపేట మండలం ఏప్రిల్ 25 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రపంచం సందర్భంగా మలేరియాను అంతం చేయడానికి పట్టుదలతో ఇప్పుడు మనం చేయగలంఇప్పుడు మనం తప్పనిసరిగా చేయాలి అనిఅంశంతోర్యాలీనిర్వహించారు . దోమల వ్యాప్తి అరికట్టడం ద్వారా అని మలేరియాను జయించవచ్చు అన్నారు అలాగే నీరు చుట్టుపక్కల నిల్వ లేకుండా చూసుకోవాలి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని డాక్టర్ సుజన్ కుమార్ తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ సునంద సుభాషిని అనిల్ మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు .

## వివోఏలతో సమావేశమైన డిపిఎం శ్రీనివాస్



**నాగిరెడ్డిపేట మండలం ఏప్రిల్ 25:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలం లోని వివోఏలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సంస్థ గత నిర్మాణం అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు . ఈ సమావేశంలో అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... లోకోస్ ప్రొఫైల్ మరియు కటౌట్ షీట్స్ ఏంట్రి పై మే నెల 8వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు . లోకస్ సభ్యుల వివరాలు సంఘాల వివరాలు నమోదు చేయాలని, ఆర్థిక లావాదేవీలు నమోదు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల ప్రయోజనాలు నేరుగా సంఘ సభ్యులకు వర్తిస్తాయని డిపిఎం శ్రీనివాస్ తెలిపారు . అందరు లోకోస్ పై దృష్టి పెట్టి నమోదు చేయాలని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో రామ్ నారాయణ గౌడ్, ఏపిఎం ,సీసీలు ,నారాయణ, దత్తు, రమేష్ ,రషిద్, రవి ,నజీర్ ,సావిత్రి, అకౌంటెంట్ రాజు ,ఆపరేటర్ రవి, వివోఏలు పాల్గొన్నారు .

## జై శ్రీమన్నారాయణ భక్త బృందానికి ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కారం



**రాజాపేట ఏప్రిల్: 25(తెలంగాణ వాణి విలేకరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో శనివారం రోజున జై శ్రీమన్నారాయణ భక్త బృందానికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విష్ణు సహస్రనామ పారాయణం లలితా సహస్ర నామపారాయణం వంటి కార్యక్రమాలు చేయడం వలన ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుతూ వీరి సేవలను గుర్తించి రాజపేట గ్రామ వాస్తవ్యులైన వంశస్థులు గుర్రం రామచంద్రయ్య కుమారులు ఆర్కే ఫౌండేషన్ ద్వారా జై శ్రీమన్నారాయణ భక్త బృందానికి షీల్డ్ శాలువాలతో సత్కారం చేశారు. కార్యక్రమంలో గుర్రం రామచంద్రయ్య కుమారులు, గుర్రం లింగం, వారి మనుమలు, మనుమరాళ్లు, అశోక్ సుష్మ రాము కె వినేష్ సంధ్యారాణి జై శ్రీమన్నారాయణ భక్త బృంద మహిళలు పాల్గొన్నారు.

# కార్మిక ఐక్యతకు దక్కిన అద్భుత విజయం

## హక్కుల కోసం సాగిన పోరాటం వృథా కాలేదు

## హామీల అమలులో ప్రభుత్వం జాప్యం చేయొద్దు

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

కార్మిక ఐక్యతకు దక్కిన అద్భుత విజయమని, సమ్మె ద్వారా కార్మికులు తమ సత్తా చాటారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె విరమణ సందర్భంగా శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. హక్కుల కోసం సాగిన వీరోచిత పోరాటం వృథా కాలేదని, కార్మికుల ఐక్యమత్యం ముందు ప్రభుత్వం దిగిరాక తప్పలేదని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు కుటుంబాలను వదిలి రోడ్లపై పోరాడిన కార్మికుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. చర్చల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, తక్షణమే క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని, సమస్యలు మళ్ళీ తలెత్తకుండా శాశ్వత మార్గాలను అన్వేషించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# సామాజిక సందేశంతో 'డోస్' షార్ట్ ఫిల్మ్ విడుదల

## పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




ఆదిలాబాద్, ఏప్రిల్ : 25 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

సామాజిక అవగాహనకు దోహదపడే ఉద్దేశంతో రూపొందించిన 'డోస్' అనే షార్ట్ ఫిల్మ్ పోస్టర్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉన్న సమస్యలను సృజనాత్మకంగా ప్రజలకు చేరవేసే సాధనంగా షార్ట్ ఫిల్మ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి ప్రయోగాలు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ చిత్ర నిర్మాణానికి ప్రారంభం నుంచే సహకారం అందించిన షీ టీమ్ సభ్యులను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు. పోలీస్ శాఖ చేసే అవగాహన కార్యక్రమాలు మరింత ఫలవంతంగా, ప్రజలకు చేరువగా ఉంటాయని అన్నారు. చిన్న స్థాయిలో నిర్మితమైనప్పటికీ, 'డోస్' షార్ట్ ఫిల్మ్ బలమైన సామాజిక సందేశాన్ని కలిగి ఉందని దర్శక బృందాన్ని అభినందించారు. ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేస్తూ, సమాజంలో సానుకూల మార్పుకు దారితీస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రజలందరూ ఈ షార్ట్ ఫిల్మ్‌ను వీక్షించి, తమ అభిప్రాయాలను తెలియజేయాలని చిత్ర బృందం కోరింది. క్రూ మరియు కాస్ట్: అర్జున్ లింగాల, క్లిక్స్ ఆఫ్ రవి, లింగాల సిద్ధార్థ, పసుపుల దేవిదాస్, సంతోష్, లోకేష్, లోకల్ చంటి, తేజస్విని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరాలతో విద్యార్థినుల్లో నైపుణ్యాల వెలికితీత

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్, ఏప్రిల్ : 25 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వేసవి శిక్షణ శిబిరాలు చక్కని వేదికలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా స్థానిక న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎం.జె.పి బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల విద్యార్థినుల కోసం 15 రోజుల పాటు ఏర్పాటు చేసిన ఆర్ట్ & స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్-2026 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేసవి శిబిరాలు చక్కని వేదికలన్నారు. స్వయం ఆసక్తితో ఈ శిబిరానికి హాజరైన సుమారు 400 మంది విద్యార్థినులను అభినందించారు. చదువుతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగా, వేద గణితం, వ్యక్తిత్వ వికాసం, క్రీడలలో శిక్షణ పొందడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎం.జె.పి పాఠశాలలు సాధించిన ఉత్తమ ఫలితాలను ప్రశంసించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థినిని ఉదాహరణగా చూపుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పౌష్టికాహారం, ఇతర వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన అత్యవసర మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్సిఒ శ్రీధర్, డిపిఎం శోభారాణి, ప్రిన్సిపాల్ కీర్తి, డిఈ సమ్మీ రెడ్డి, సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడిపై సత్వరమే స్పందించాలి

- యుద్ధప్రాతిపదికన పైపులైన్ల మరమ్మతులు చేపట్టాలి
- ప్రతి ఇంటికీ భగీరథ నీరు చేరాల్సిందేబోర్ల పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలి
- నీటి పథకాల నిర్మాణాల్లో జాప్యం సహించం
- ప్రజల గొంతు ఎండకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- వేసవి కార్యాచరణ ప్రణాళిక పక్కాగా అమలు కావాలి
- ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించేలా వ్యవస్థ ఉండాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- త్రాగునీరు సమస్యపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు సత్వరమే స్పందించి పరిష్కారానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. శనివారం స్థానిక సింగరేణి అతిథిగృహంలో మిషన్ భగీరథ, కొత్తగూడెం కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా బోర్ల మరమ్మతులు ఉంటే తక్షణమే పూర్తి చేయాలని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి సరఫరాలో అంతరాయం కలిగించే పైప్‌లైన్ లీకేజీలను యుద్ధప్రాతిపదికన అరికట్టాలని, కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు. కొనసాగుతున్న నీటి పథకాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి చివరి ఇంటికీ అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని, నీటి సమస్యపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ కారణాల వల్లే ఆర్థిక నష్టాల్లో సింగరేణి

## 53 వేల కోట్ల బకాయిల వసూళ్లలో గెలిచిన సంఘాల వైఫల్యం

## ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాల స్వార్థ విధానాలతో పరిష్కారానికి నోచుకోని కార్మిక సమస్యలు

## 12వ వేతన ఒప్పందం కోసం దశలవారీ ఆందోళనలకు సిద్ధం కావాలి

## సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నేత మాధవ నాయక్






కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన సింగరేణి సంస్థ రాజకీయ కారణాల వల్లనే ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిందని బి ఎం ఎస్ అనుబంధ ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ వ్యాఖ్యానించారు. బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి సంబంధించి 12వ వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శనివారం మణుగూరు ఏరియా పీకే ఓసీ-4లో ఏరియా ఉపాధ్యక్షులు కిషన్ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ రాంబాబు, అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందరపి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలతో పాటు, అధిక రాజకీయ జోక్యం కారణంగా సింగరేణి ఆర్థికంగా బలహీన పడిందని ఆరోపించారు. గత ఏడాది డిసెంబర్ నాటికి యిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి వసూలు చేయడంలో గుర్తింపు సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ విఫలమయ్యాయని విమర్శించారు. దీని వల్ల సంస్థకు ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా కొనసాగిన ఏఐటీయూసీ తమ పదవీకాలంలో కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలమైందని, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. గుర్తింపు కాలం ముగిసిన తరువాత ఆందోళనలు చేపట్టడం శోచనీయమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సొంతింటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్, క్యాడర్ స్కీమ్‌ల అమలులో కూడా ఈ సంఘాలు విఫలమయ్యాయని విమర్శించారు. అదేవిధంగా కొత్త గనుల కేటాయింపులో రాజకీయ కారణాలతో సింగరేణికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో గనులు రాకుండా అడ్డుకున్న సంఘాలే ఇప్పుడు వేలం ద్వారా గనులు సాధించాలని చెప్పడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఉత్పత్తి లక్ష్యాలు సాధించలేకపోవడానికి ఈ సంఘాలు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతీయ మజ్దూర్ సంఘ్ రాజకీయాలకు అతీతంగా సింగరేణి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. మణుగూరు పీకే ఓసి ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి కేటాయించే విధంగా బి ఎం ఎస్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బొగ్గు బ్లాకుల వేలం ద్వారా కొత్త గనులు సాధించి సంస్థ మనుగడ కోసం కృషి చేస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న బిఎంఎస్‌ను కార్మికులు ఆదరించి ప్రత్యామ్నాయ సంఘంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన ఒప్పందం ఈ ఏడాది జూన్ 30తో ముగియనుండగా, జూలై 1 నుంచి అమల్లోకి వచ్చే 12వ వేతన సవరణ కోసం జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని బొగ్గు గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించాలని బిఎంఎస్ నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి కి కూడా జేబీసీసీఐ ఏర్పాటు చేయాలని ఏబీకేఎంఎస్ ద్వారా లేఖ పంపినట్లు వెల్లడించారు. 12వ వేతన ఒప్పంద సాధన కోసం చేపట్టే ఆందోళనల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూక్య కిషన్, మొగిలి పాక రవి, రంజిత్, రాంబాబు, శివకుమార్, అల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం సభ జయప్రదానికి విస్తృత ఏర్పాట్లు

## హిందూ సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రచారం

## మారుమూల ప్రాంతాల్లోని తండాల్లో ప్రజల స్పందన

## కార్మిక వాడల్లోనూ, సింగరేణి కార్యాలయాల్లోనూ చర్చలు








కొత్తగూడెం (తెలంగాణ వాణి)

నేడు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన హిందూ సమ్మేళనం సభను జయప్రదం చేసేందుకు హిందూ సంఘాల కార్యకర్తలు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా జిల్లా నలుమూలల్లో ఉన్న గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాలలో కూడా హిందూ సంఘాల కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరిగి సమ్మేళనానికి సంబంధించి కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందజేస్తున్నారు. ముఖ్యంగా విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, బిజెపి, ఆ పార్టీకి అనుబంధంగా ఉన్న విద్యార్థి, ఉద్యోగ, మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిస్తూ మహాసభకు సంబంధించి వివరాలను ప్రతి ఒక్కరికి వివరిస్తున్నారు. హిందువుల ఐక్యత అందుకు అవసరమైన సంఘటనలను కూడా వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా సింగరేణి కార్మిక వాడల్లోను, కొత్తగూడెం ఏరియా, సింగరేణి కార్పొరేట్ ఏరియాలలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంతేగాక జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని డైలీ కూలీల అడ్డాలోనూ, వ్యవసాయ కార్మిక వర్గం అడ్డంలోనూ, రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సభ నిర్వహిస్తున్న విషయాలను ప్రతి ఒక్కరికి వివరిస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి కరపత్రం అందిస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనానికి ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యంగా హాజరై మద్దతు తెలపాలని కోరుతున్నారు. హిందూ బంధువులు భక్తిశ్రద్ధలతో ఆరాధించే దేవాలయాలను కూలగొడుతూ అవమానిస్తున్నారని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు హిందువులు ఐక్యంగా నిలవాలన్న జయంతోనే ఈ సమ్మేళనాన్ని నెరవేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే హిందూ సమ్మేళన సభను జయప్రదం చేసేందుకు వీలుగా ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని వనవాసి పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, ఆర్ఎస్ఎస్ వంటి హిందూ భావజాలం కలిగిన సంస్థలకు సంబంధించి ప్రముఖులు పాల్గొని చర్చించుకోవడం జరిగింది. ఈనెల 26వ తేదీన జరుపు తలపెట్టిన హిందూ సమ్మేళనం సభను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సమావేశం కోరింది. అంతేగాక 4ప్రచార వాహనాలను ఏర్పాటుచేసిప్రచారం నిర్వస్తున్నారు. ఈ సమ్మేళనంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# మే డే స్ఫూర్తితో లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమిద్దాం

## మేడే పోస్టర్ ఆవిష్కరించిన టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం



జూలూరుపాడు (తెలంగాణ వాణి ప్రతినిధి)

మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి మేడే పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలు ప్రారంభించిందని ఆ వెలుగులోనే కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా అమలు చేస్తుందని అన్నారు చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే రోజున ఎనిమిది గంటల పని దినం సాధించుకుంటే ఇప్పుడు ఉన్న నరహంతక బిజెపి ప్రభుత్వం 12 గంటల పని విధానం తీసుకురావాలని కుటీల ప్రయత్నాలు చేస్తుందని దీన్ని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కార్పొరేట్ కంపెనీలకు అనుగుణంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి, పని గంటల పెంపు, సమ్మె హక్కును కాలరాస్తూ అతి తక్కువ వేతనాలతో కార్మిక వర్గానికి పని లేకుండా చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తుందని గోపాలరావు దుయ్యబట్టారు .రాబోయే రోజుల్లో కార్మిక వర్గం పై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా జరుగు ఆందోళన కార్యక్రమాల్లో కార్మిక వర్గం ముందు వరుసలో ఉండాలని ఈ సందర్భంగా కోరారు. దేశంలో ప్రశాంతమైన వాతావరణంలో కలిసిమెలిసి బతుకుతున్న కార్మిక వర్గంపై ప్రజలపై దేశ ప్రజలను కుల మతాల పేరుతో విభజించి మనుషుల మధ్య తగాదాల సృష్టించి మతాల పేరుతో ప్రజలను విభజించాలనే కుటీల ప్రయత్నాలు చేస్తుందని దీన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు సంఘటితమై వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని వారన్నారు. మే డే ను కార్మిక దినోత్సవం గా వాడవాడల కార్మిక వర్గం అంత జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో వినోద్, నాగేష్,మధు కనకమ్మ, అరుణ, లలిత, చందు, నాగయ్య, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.